RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 19 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 319 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## అసత్యం, హింసలే మోదీ ప్రభుత్వానికి మూల సిద్ధాంతాలు

- సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నుంచి తరలించడాన్ని తప్పుబట్టిన రాహుల్ గాంధీ
- విద్యా ఖర్చులు, పేపర్ లీకులు, విద్యార్థుల ఆత్మహత్యలే కీలక సమస్యలని వ్యాఖ్యలు

# నేను ఉన్నంతవరకు మరోసారి మీ సర్కారును రానివ్వను



- నిజాం వారసులకే ఇప్పుడు దిక్కులేదు
- అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- ఘట్‌కేసర్‌లో అందెశ్రీ స్మృతి వనానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- 16 ఏళ్ల తర్వాత తాము అధికారంలోకి వచ్చాక గ్రూప్-1 నిర్వహించామన్న సీఎం
- అందెశ్రీ సమాధి వద్ద నివాళులు

హైదరాబాద్

మేకతోలు కప్పుకున్న తోడేలు ఇవాళ బయటికొచ్చిందని, మాజీ సీఎం కేసీఆర్ నోటిఫికేషన్లు ఇస్తే, ఈ ప్రభుత్వం ఉద్యోగాలిచ్చిందని చెబుతున్నారని కేటీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగ నియామకాల గురించి ఒక్కరోజైనా బీఆర్ఎస్ పాలకులు ఆలోచించారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిరుద్యోగులను ఎప్పుడైనా మనుషులుగా చూశారా అని నిలదీశారు. 16 ఏళ్ల తర్వాత తాము అధికారంలోకి వచ్చాక, గ్రూప్-1 నిర్వహించామని, బీఆర్ఎస్ పాలనలో ఎందరో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తొలిఏడాదే దాదాపు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, తల్లిదండ్రుల సాక్షిగా 70 వేల - మిగతా3లో



## సూపర్ ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధం

- తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముంది
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తోంది
- నిపుణులు సూచిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులను ప్రభుత్వం అత్యంత గంభీరంగా పరిగణిస్తోంది
- వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం

హైదరాబాద్

వాతావరణ మార్పుల కారణంగా నిపుణులు హెచ్చరిస్తున్న "సూపర్ ఎల్ నినో" పరిస్థితులు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో వర్షపాతం, జలవనరులపై ప్రభావం చూపే అవకాశముందని రాష్ట్ర నీటిపా రుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హోటల్ అవాసాలో "సింపోజియం" సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వాతావరణ మార్పులు అంశంపై సదస్సులో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా - మిగతా3లో



## అమెరికా వీసా ఫ్లెక్సిబిలిటీకి చెక్

- తీవ్ర ఆందోళనలో భారత విద్యార్థులు!
- డ్యురేషన్ ఆఫ్ స్టేటస్ విధానం రద్దు చేసిన అమెరికా
- ఎఫ్-1, జె-1, ఐ వీసా హోల్డర్లకు గరిష్ఠంగా నాలుగేళ్ల స్టే పరిమితి
- లక్షలాది భారతీయ విద్యార్థులపై ప్రభావం

## భారత అంతరిక్ష చరిత్రలో నవశకం

- స్కైరూట్ ఏరోస్పేస్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగం విజయవంతం
- భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్‌గా రికార్డు సృష్టి
- శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- 'అగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగం చారిత్రాత్మకం
- ప్రధాని సందేశంతో పాటు పలు పేలోడ్లను కక్ష్యలోకి మోసుకెళ్లిన 'విక్రమ్-1'





## సోనమ్ వాంగ్‌చుక్‌పై పోలీసుల చర్య ప్రజాస్వామ్యానికే మచ్చ

- ప్రొఫెసర్ జి.డి. అగర్వాల్, ఒలంపిక్ రెజ్లర్, రైతులు, ఇలా ఎవరినీ మోదీ సర్కార్ వదిలిపెట్టలేదని ఖర్గే వ్యాఖ్య
- ప్రతి పౌరుడికి తమ గళాన్ని వినిపించే హక్కును రాజ్యాంగం కల్పిస్తోందన్న పవన్ ఖేడా
- వాంగ్‌చుక్ ఘటన దాని మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టింది

# మహిళల మద్దతుతోనే ప్రజా ప్రభుత్వం

- మహిళా పారిశ్రామికవేత్తలకు గుడ్‌న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి
- మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు అంశం పరిశీలిసాం
- ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌కు శిల్పారామం పక్కన 1000 గజాలు, ఫ్యూచర్ సిటీలో ఎకరం స్థలం
- మహిళా పారిశ్రామిక వేత్తలకు వరాలు
- మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేసేందుకు 22 జిల్లా కేంద్రాల్లో త్వరలోనే ఇందిరా మహిళా శక్తి భవనాలు
- ఇందిరా మహిళా శక్తి భవనాలను శిక్షణ, మార్కెటింగ్, వ్యాపారానికి కేంద్రంగా పనిచేసేలా కార్పొరేట్ హంగులతో నిర్మాణం
- ఫ్యూచర్ సిటీలో ఫార్చ్యూన్-500 కంపెనీలను తీసుకురావాలన్నది లక్ష్యం



హైదరాబాద్

మహిళా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలిసామన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర కీలకం కానుందని వివరించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌కు శిల్పారామం పక్కన 1000 గజాలు ఫ్యూచర్ సిటీలో, ఎకరం స్థలం కేటాయించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్(ఎఫ్ఎల్‌వో) హైదరాబాద్ విభాగం 25ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో మహిళ - మిగతా3లో

## కాంగ్రెస్‌కు 'డెత్ డిక్లరేషన్' రాయాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 'కాంగ్రెస్ మోసం చేసిన సరూర్‌నగర్‌లోనే 'యువ సంగ్రామ సభ' నిర్వహించాం
- 38 నెలల క్రితం కాంగ్రెస్ మాటలు నమ్మి యువత దగా పడింది
- రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయలేదు
- అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు కాలేదు.



## అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

భక్తులు రావొద్దని అధికారుల సూచన

ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తాత్కాలికంగా నిలిపివేత



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలతో యువతను మోసం చేసిందని, ఆ మోసానికి సమాధానం చెప్పే సమయం వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యువత పిడికిలి బిగిస్తే పీఠాలు కదులుతాయి. కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా డెత్ డిక్లరేషన్ రాయాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల సమస్యలు రాహుల్ గాంధీకి - మిగతా3లో

## బాణసంచా పరిశ్రమలో పేలుడు

- 9 మంది మృతి- పలువురికి తీవ్రగాయాలు!
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించిన కేంద్రప్రభుత్వం
- పేలుడులో గాయపడినవారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించిన కేంద్రం



మహాన్ న్యూస్

# బాసర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం....

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.** తేదీ, 18/7/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. 2,500 ఎకరాలకు సాగునీరు.. రైతులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు శుభవార్త... బాసర మండలంలోని స్వల్ప వర్షాలతో సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న రైతులకు బాసర లిఫ్ట్ ఇరిగేషన్‌ను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా బాసర పరిసర ప్రాంతాల్లో 2,500 ఎకరాలకు పైగా సాగుభూమికి నీరందుతుందని తెలిపారు. దీంతో రైతులు పంటల సాగును సకాలంలో చేపట్టే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పరిశీలన... బాసరలో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాసర పాఠశాలలో అదనపు తరగతి గదుల తనిఖీ.. బాసర మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, అదనపు తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి



సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు , ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం





:రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా, క్రీడా, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లేగ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం, సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతాభావంతో చదువుకోవాలని సూచించారు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని, ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, మంచాల్ తహశీల్దార్, ఆరుట్ల సర్పంచ్ శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ఫక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కాంగ్రెస్ క్రియాశీల నాయకులు.



**మహాను న్యూస్ జూలై 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 279 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష ఓటరు జాబితా( స్పెషల్ ఇన్ని టెనిసిర్ రివిజన్ ) పక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అదేవిధంగా రోడా మేస్త్రి నగర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ బస్తీలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు రాజాకు ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ క్యాంపు ఏర్పాటు చేసి బూత్ నంబర్స్ 368, 369, 370 ఏనుమరేషన్ ఫామ్ ఫీల్ చేయిస్తూ మరియు అప్లికేషన్ ఆన్లైన్ కార్యక్రమము చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా పారాల పంపిణీ దరఖాస్తుల స్వీకరణ ఓటర్లకు అందుతున్న సహాయం ప్రజల స్పందన వంటి అంశాలను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, సయ్యద్ రషీద్, వెంకట్, ఆజాద్ సందీప్ , నరేష్ సింగ్, మైనార్టీ నాయకులు మోయిన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద శాతం ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా పూర్తి

: బీఎల్‌వో సత్యలక్ష్మికి సన్మానం




**దుబ్బాక, మహాన్ న్యూస్, జులై 18:** ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వంద శాతం ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన బూత్ లెవెల్ అధికారిణి ( బి ఎల్ ఓ)సత్యలక్ష్మిని బీఆర్ఎస్ నాయకుడు మూర్తి శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజున ఆమెకు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మూర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో కష్టపడి వంద శాతం ఓటర్ల జాబితాను పూర్తి చేసిన సత్యలక్ష్మి పనితీరు ఎంతో అభినందనీయమన్నారు. ఇంటింటికీ తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పన ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆమె చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అస స్వామి, బీఅర్ఎస్ నాయకులు బండి రాజు, మూర్తి నారాయణ రెడ్డి తదితరులున్నారు

## అందెశ్రీ గారి జయంతి సందర్భంగా అభినందనలు శు భాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** వీరి జయంతి 18 జూలై 1961 రోజున జన్మించినాడు మరణం 10 నవంబర్ 2025 రోజున మరణించినాడు తెలంగాణ రచయిత తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ విజేత రచించాడు అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినందుకు గాను 2025 జూన్ రెండున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పీరియడ్ గ్రౌండ్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని అందుకున్నాడు జననము 18 జూలై 1961 నంది

అందె శ్రీ



డాక్టర్ అందె శ్రీ

ఎల్లయ్య తండ్రి వయసు 66 సంవత్సరములు రేబర్తి గ్రామం మద్దూరు మండలం సిద్దిపేట జిల్లాలో జన్మించినాడు మరణము 10 నవంబర్ 20 25 వయస్సు 64 సంవత్సరములు గాంధీ హాస్పిటల్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం మృతి కవి గేయ రచయిత పేరు తెలంగాణ రాష్ట్ర గీతా రచయిత పాటలు అందేలా సవ్వడి నిప్పుల వాగు భాగస్వామి మల్లమ్మ సంతానం నలుగురు ముగ్గురు కుమార్తెలు దత్త సాయి కుమారుడు గౌరవాలు ప్రజాకవి ప్రజాకవి ప్రవృత్తికవిగా ప్రసిద్ధులైన డాక్టర్ అందెశ్రీ వరంగల్ జిల్లా జనగాం వద్దగల రేపర్తి మద్దూర్ మండలం అనే గ్రామంలో జన్మించినడు ఈయన అసలు పేరు అందె ఎల్లయ్య ఈయన ఒక అనాధగా పెరిగాడు ఏ విధమైన చదువు చదవలేదు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందాడు ఈయన భార్య మల్లమ్మ వీరికి ముగ్గురు కుమార్తెలు కుమారుడు ఉన్నాడు ఈయన గుడ్ల కాపరిగా రోజువారి కూలీగా తాపీ మేస్త్రిగా పనిచేశాడు శృంగేరి మఠానికి సంబంధించిన స్వామి శంకర్ మహారాజ్ ఇతను పాడుతుండగా విని ఇతడిని శీర తీశారు ఆచార్య బిరుదు రాజ్ రామరాజు ప్రేమాభిమానాలు పొంది ఆయన మార్గదర్శకత్వంలో ప్రేమాభిమానాలు పొంది సాహిత్య సృజనకు ప్రేరణ పొందాడు రాష్ట్రవ్యాప్తంగా ఈయన పాటలు ప్రసిద్ధి చెందాయి నారాయణమూర్తి ద్వారా వచ్చిన విప్లవాత్మక శనిమాల విజయం వెనుక ఈ పాటలు ఉన్నాయి తెలంగాణ ప్రకృతి లాంటి అంశాలపై ఈయన గేయత చేత చేశాడు ఈయన ఆశువు కవిత్వం చెప్పడంలో దిట్ట 2004లో గంగ సినిమాకు గాను నంది పురస్కారాన్ని అందుకున్నాడు ఈయన తెలంగాణ మాతృ గీతం రచించినాడు తనలో సాహితీ జిజ్ఞాస కలిగించిన గురువులను తలుచుకుంటూ పాటల పూధోట అనే లలిత గీతాల సంపుటిని 1994 అక్టోబర్లో వెలవడించారు అదే సంవత్సరం డిసెంబర్లో అందెల సవ్వడి అనే కవిత సంపుటి కూడా అందించాడు ఈ రెండు గ్రంథాలకు సి నారాయణ రెడ్డి బీరువారం జగన్నాథం రావూరి భరద్వాజ వంటి సాహితీవేత్తలు ముందుమాట అందించారు తెలంగాణ సాహిత్య చరిత్ర పునర్నిర్మాణ దశలో భాగంగా అంతే శ్రీ , 1304, పేజీల నిప్పుల వాగు అని బృహత్ కవితలు పాటల సంకనాలు తెచ్చాడు అందెశ్రీ 10 నవంబర్ 2025 రోజున అస్వస్థకు గురి కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినాడు ఈరోజు మీది జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్ణాటక

## జగన్ 2నా సూపర్ యాప్ ను పార్టీ శ్రేణులతో కలసి ఆవిష్కరించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహనరెడ్డి గారి ఆదేశాలమేరకు నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి జగనన్న 2నా యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాప్ ను పార్టీ లో ప్రతి నాయకులు కార్యకర్తలు ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ పార్టీ శ్రేణులకు దిక్సూచి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాలుగు మండలల , పట్టణ అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తానూర్ మండల కేంద్రంలో కేజీబీవీలో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవం



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం,జులై 18** నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీఎ)లో నాబార్డ్ (చీూదీూ=ఐ) నిధులతో నిర్మించిన మొదటి అంతస్తులోని అదనపు తరగతి గదులు మరియు అదనపు మౌలిక సదుపాయాలను ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.56 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను, అలాగే రూ.42.12 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అదనపు మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. విద్యార్థినులకు యూనిఫామ్ పంపిణీ చేశారు, విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ అభివృద్ధి పనులు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తానూర్ కేజీబీవీలో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల ప్రారంభోత్సవం...

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. తేదీ, 18/7/2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్.** ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు.... తానూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ )లో నాబార్డ్ నిధులతో నిర్మించిన మొదటి అంతస్తులోని అదనపు తరగతి గదులు మరియు అదనపు మౌలిక సదుపాయాలను ముధోల్



శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.56 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను, అలాగే రూ.42.12 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అదనపు మౌలిక సదుపాయాలను ప్రారంభించారు. విద్యార్థినులకు యూనిఫామ్ పంపిణీ చేశారు, విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ అభివృద్ధి పనులు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## చలో సరూర్ నగర్ యువ సంగ్రామ సదస్సుకు బయలుదేరిన జగదీరిగుట్ట బి ఆర్ ఎస్ నాయకులు.



**మహాను న్యూస్ జులై 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** గౌరవ మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు గారి ఆదేశాల మేరకు గౌరవ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువత ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీ కె.పి వివేకానంద గారి ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం జగదీరిగుట్ట డివిజన్ 126 నుండి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొలుకుల జైహింద్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ యువ సంగ్రహా న సభకు కుత్బుల్లాపూర్ నుండి భారీ ఎత్తున బస్సుల ర్యాలీగా బయలుదేరారు.

మహాన్ న్యూస్

# భవనం వెంకట్ రామ్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు దివంగత భవనం వెంకట్ రామ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననం 18 జూలై 1931 రోజున జననం మరియు మరణం 7 ఏప్రిల్ 2002 అని అందరూ పిలిచే భవనం వెంకటరామిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొమ్మిదవ ముఖ్యమంత్రి ఇతరులు 1982 ఫిబ్రవరి 24 నుండి సెప్టెంబర్ 20 వరకు 7 నెలలు పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నాడు రాష్ట్ర మంత్రులు నారా చంద్రబాబు నాయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇతని మంత్రివర్గంలోనే కలిసి మంత్రులుగా పని చేసినారు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి కాలం, 24,2,1982, నుండి 20,9,1982, వరకు వ్యక్తిగత వివరాలు వీరి యొక్క జననము జూలై 18 1931 మరియు మరణము , 7 ఏప్రిల్ 22 రాజకీయ పార్టీ కాంగ్రెస్ మొత్తం హిందూ వెంకట్రాం 18 జూలై 1931 రోజున గుంటూరు జిల్లా ముప్పాళ్ళ మండలం గొల్లపాడు గ్రామంలో జన్మించినాడు ఇతను గుంటూరు పట్టణంలో న్యాయవాద వృత్తి ప్రాక్టీసు చేసేవాడు రాజకీయాలలో రాకమందు ఇతను పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన కందుల ఓబుల్ రెడ్డి దగ్గర పర్సనల్ అసిస్టెంట్గా పనిచేశాడు రాజకీయ జీవితం 1978లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా చేరి శాసనమండలికి నియమితులయ్యారు వెంకటరామిరెడ్డి కుల రాజకీయాలకు వ్యతిరేకంగా పేరులోని రెడ్డి విడిచి ఆ తరువాత అధికారంలోకి వచ్చిన అంజయ్య మంత్రివర్గంలో కూడా మంత్రిగా కొనసాగారు 1982లో ఇతను కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం అండతో ముఖ్యమంత్రి అయ్యాడు అతని ప్రమాణ స్వీకారోత్సవానికి తన పాత రూమ్ మెట్ ఎన్టీ రామారావుని ఆహ్వానించాడు అప్పుడే రామారావుకు రాజకీయాలలోకి రావాలన్న ఆలోచనకు బీజం పడిందని చెబుతారు పలనారు ప్రారంభానికి చెందిన వెంకట్ రామ్ నందమూరి తారక రామారావుకు గుంటూరులో ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల బీసీ కాలేజీలో చదివే రోజులలో సన్నిహిత స్నేహితుడు వీడు నెలల పాలన తర్వాత అతను అధిష్టాన వర్గం కోరిక మేరకు రాజీనామా చేసి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు ఎందుకు మార్గం సుగమం చేశారు 1982లో దేశంలోనే మొదటిదైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఓపెన్ యూనివర్సిటీని నెలకొల్పురం వెంకట్రాం ముఖ్యమంత్రిగా సాగించిన పనులలో ఒకటి కొంత కాలం రాజకీయ సన్యాసం తరువాత బీపీ సింగ్ జనతా పార్టీల తిరిగి కాంగ్రెస్లోకి వచ్చాడు 2000 లో రామ్ విలాస్ పాశ్వాన్ లుక్ జనశక్తి అనే కొత్త పార్టీ పెట్టినప్పుడు ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖకు అధ్యక్షుడు అయ్యాడు ఇతని భార్య భవనం జయప్రద 1967 నుండి 978 వరకు వినుకొండ నియోజకవర్గం నుండి శాసనసభ్యురాలు ఈమె పీవీ నరసింహారావు మంత్రివర్గంలో విద్యుత్ శక్తి శాఖ మంత్రిగా జలగం పెండల్ రావు మంత్రివర్గంలోనూ మంత్రిగా పనిచేసింది మరణం భవనం వెంకట్రాం , 7 ఏప్రిల్ 22 రోజున తన 71 సంవత్సరాలు వయసులో గుండెపోటుతో హైదరాబాద్లోని మహా వి ఆస్పత్రిలో మరణించినాడు

భవనం వెంకట్రామ్




ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి

ఈరోజు వీరి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ విషయమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలగారుచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం నిరంతర ప్రజాసేవకుడు నిస్వార్థ బీసీ ఉద్యమ నాయకుడు కర్నాటి

# నెల్సన్ మండేలా గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు నెల్సన్ మండేలా గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ సిద్ధాంతిని సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం నెల్సన్ మండేలా గారి యొక్క జననం 18 జూలై 1918 రోజున జన్మించినారు మరణం , 5 డిసెంబర్ 2013 దక్షిణ ఆఫ్రికా మాజీ అధ్యక్షుడు ఆ దేశానికి పూర్తిస్థాయి స్వాతంత్రంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడు అధ్యక్షుడు కాకముందు ఇతను జాతి వివక్ష వ్యతిరేక ఉద్యమకారుడు ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కు దానికి సాయుధ విభాగం అయిన ఉంకొంటో వీ సి జే కు అధ్యక్షుడు జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన మారణకా కాండకు సంబంధించి 27 సంవత్సరాల పాటు రోబెన్ అనే ద్వీపంలో కారాగార శిక్ష అనుభవించాడు 20వ దశాబ్దపు అత్యంత ప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకడు నల్లజాతి సూర్యుడు అని పలు తెలుగు వ్యాసాలలో ఈయన గురించి వర్ణించారు జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు వర్ణ సమానతకు నెల్సన్ మండేలా సంకేతంగా గెలిచాడు 11 ఫిబ్రవరి 1990 లో ఖారాగారం నుండి విడుదల అయిన తరువాత నెల్సన్ మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించడానికి దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశాడు తన పూర్వపు ప్రతిస్పత్తులు నుండి కూడా ప్రశంసలందుకున్నాడు వందకు పైగా పురస్కారాలు సత్కారాలతో వివిధ దేశాలు సంస్థలు మండేలాను గౌరవించాయి వాటిలో 993లో లభించిన నోబెల్ శాంతి బహుమతి ముఖ్యమైనది స్వదేశంలో మండేలాను మదిబ అని వారి జగకు సంబంధించిన గౌరవ సృష్టికంగా మనీ ఇస్తారు మహాత్మా గాంధీ బోధించిన శాంతియుత విధానాలు అహింస శత్రువును సంస్కార్యతంగా ఎదుర్కొనే పద్ధతి తనకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చాయని మండేలా చాలాసార్లు చెప్పాడు భారతదేశం మండేలను 1990లో భారతరత్న జవహర్లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య బహుమతులతో సత్కరించి భారతదేశము నుండి మండేలాకు ఎంతో సమర్థత లభించింది ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకంగా పోరాడే కోట్ల మంది ప్రజలకు మండేలా ఒక ప్రతీకగా మారాడు పశ్చిమ దేశాలు కూడా హక్కుల ఉద్యమ కారుకులైన అబ్రహం లింకన్ మార్టిన్ లూథర్ కింగ్ లతో సమానంగా ఆయన గౌరవిస్తున్నాయి హింస మార్గంలో ప్రారంభించిన ఉద్యమాన్ని గాంధీ మార్గంలోకి ఆయన మలుచుకున్న తీరు ఆయనకు దర్శన ఆఫ్రికా గాంధీగా పేరు తెచ్చింది నోబెల్ శాంతి బహుమతితో అంతర్జాతీయ సమాజం ఆయన గౌరవించుకోగా 1990లో అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ఇచ్చి భారతీయ సమాజం గౌరవించింది మండేలా 2013 డిసెంబర్ 5న మరణించాడు మండేలా మానవతకి స్ఫూర్తి ప్రదాత అని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కొనియాడారు దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా మృతికి గౌరవ సూచకంగా కేంద్ర ప్రభుత్వం ఐదు రోజులు సంతాపదినం ప్రకటించింది జననం మండేలా కుటుంబం తెంబు వంశానికి చెందినది వీరు లక్షణాఫ్రికాలో కీప్ ప్రాంతంలో ట్రాన్సాక్షన్ భాగాలకు సాంప్రదాయంగా పాలకులు ఇతడు ఓ మాట జిల్లాలో మవీజు అనే ఊరిలో 18 జూలై 1918 రోజున జన్మించాడు ఇతని తాతల కాలంలో వారు పాలించే తింబు తెగల ప్రాంతం బ్రిటిష్ వలస పాలకుల పరమైనది మండిల తండ్రి గార్ల హక్కుల ప్రకారం పాలకుడు కాకపోయినా కొన్ని స్థానిక తెగలకు నాయకుడిగా గుర్తింపు కలిగి ఉండేవాడు స్థానిక మండలిలో సభ్యుడు గాడ్లకు నలుగురు భార్యలు 13 మంది పిల్లలు వారిలో గాడ్ల మూడో భార్య నోసేకిని ఫాన్సీ కి జన్మించిన మగ బిడ్డకు హోలీ హల్ హల్ఈ అంటే కొమ్మలు లాగేవాడు దూకుడు స్వభావం కలవాడు అని పేరు పెట్టారు మండేలా బాల్యం తల్లి కుటుంబానికి చెందిన గూడెం ఓ ముజీ లో అధికంగా గడిచింది చదువు ఎనిమిదవ వేట రోలి హహహ చదువు ప్రారంభమైంది వారి కుటుంబంలో బడికి వెళ్లిన మొదటి వ్యక్తి అతనే బడిలోని ఒక మెత్తటిస్టు ఉపాధ్యాయుడు అతనికి నెల్సన్ అనే పేరు తగిలించారు ప్రసిద్ధుడైన బ్రిటిష్ నావి కాగల నాయకుడు హరిష్యో నెల్సన్ వేడుక ఎందుకంటే ఆ ఉపాధ్యాయునికి రూలీ అలహా పేరు పలకడం రాలే రోలి హహ తొమ్మిదవ వేట అతని తండ్రి క్షయ వ్యాధితో మరణించారు తరువాత నెల్సన్ మండేలా చదువు వివిధ పాఠశాలల్లో సాగింది టెంబో తెగల ఆచారం ప్రకారం ప్రీవి కౌన్సిల్లో అతను తండ్రి స్థానం అతనికి సంక్రమిస్తుంది 1937లో మండేలా కోర్టు బ్యూటిఫుల్ కళాశాలలో చేరాడు అతనికి బాక్సింగ్ పరుగు పట్ల ఆసక్తి పెరిగింది మెట్రిక్యులేషన్ తర్వాత మండేలా పోర్ట్ హెయిర్ విశ్వవిద్యాలయంలో పీయూలు చేరడు అక్కడ అతనికి పరిచయమైన ఆలివర్ టాంబో అతని జీవితకాలం మిత్రుడైనాడు అదే సమయంలో అతని దిగకు వారసత్వంగా నాయకుడు కావలసిన కైజర్ మొత్తం జిమా కూడా మిత్రుడు అయ్యా కానీ కాలక్రమంలో వారిద్దరూ రాజకీయ ప్రతి స్పర్తులయ్యారు ఎందుకనగా మొత్తం జీమ బంధుస్తాన్ కార్యకలాపాల పక్షం వహించాడు ఒక సంవత్సరం తర్వాత విశ్వవిద్యాలయం రాజకీయాలలో పాల్గొన్న ఫలితంగా మండేలాను విశ్వవిద్యాలయం నుండి తీసేశారు తరువాత అతను ఆరాగారంలో ఉన్నప్పుడు లండన్ విశ్వవిద్యాలయం వారి దూరవిద్య సదుపాయంతో బిఎల్ పూర్తి చేశాడు ఫోర్ట్ హెయిర్ వదిలిన పూర్తి కాలానికి మండేలా సంరక్షకుడైన జోగింతవ మల్లీలకు పెళ్లి నిశ్చయించాడు అదే సమయంలో జోగింతగా కొడుకు కుటుంబ వారసుడు కూడా వివాహానిచ్చితమైనది ఇది ఇష్టం లేక యువకులిద్దరూ తమ సంపన్న కుటుంబాలను వదిలి జోహేన్ నాజ్ బరుక్కు వెళ్లిపోయారు నగరంలో మండేలా చిన్న చిన్న ఉద్యోగాలు చేశాడు తాను మధ్యలో ఆపివేసిన బిఏ డిగ్రీ కోర్సులు దూర విద్య ద్వారా పూర్తి చేశాడు తర్వాత రాంగ్ విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రం చదివాడు ఆ సమయంలో అతనికి పరిచయమైన కొందరు మిత్రులు తర్వాత జాతి వివక్ష వ్యతిరేక కార్యశీయులు అయ్యాడు పండేలా మూడుసార్లు వివాహం చేసుకున్నాడు 6 మంది సంతానం 20 మంది మనుమలు మనవరాలు ఇంకా పెట్టే సంఖ్యలో ముని మనవడు ఉన్నారు ఇతని మనవడు మాండ్ల మండీల ఒక దిగకు నాయకుడు కూడా మండేలా మొదటి వివాహం దక్షిణాఫ్రికాలో నల్లజాతి వారు ఎక్కువగా నివసించే రాంచి అని ప్రదేశం నుంచి వచ్చిన ఎంతో మెస్ అని మహిళతో జరిగింది వీరు మొట్టమొదట కలుసుకున్నది జోహాన్ శస్ బర్కులు వీడికి ఇద్దరు కొడుకులు మడిబైల్ 1946లో జననం మగతో 1952 జననం ఇద్దరు కూతుళ్లు ఇద్దరి పేర్లు ముఖర్జీ వే మండేలానే మొదటి కూతురు 9 నెలల



వయసులోనే కన్ను మూసింది కాబట్టి రెండవ కూతురికి ఆమె జ్ఞాపకార్థం ఆమె పేరు పెట్టారు వీరి వివాహమైన 13 సంవత్సరాల తర్వాత 1957లో నెల్సన్ ఎక్కువగా విప్లవం పై చూపుతో ఉండటం వలన ఆయన భార్య రాజకీయ తటస్థతను విశ్వసించడం వలన అభిప్రాయ బేధాలతో విడిపోయారు మండేలా కారాగారంలో ఉండగా మొదటి కొడుకు 25 సంవత్సరాల వయసులో కారు ప్రమాదాన్ని గురై మరణించారు అందరు పిల్లలు వాటర్ ఫోర్డ్ కామ్లాబా అని చూడని విద్య అభ్యసించారూ ఈవెలిమేస్ 2004లో చనిపోయింది మండీల రెండవ భార్య విన్ని మడికి లేజీల మండేలా లేదా విన్ని మండేలా ఆమె జాన్సిస్ నగరంలో సమాజ కార్యకర్త అయిన మొదటి నల్లజాతీ వనిత వారికి ఇద్దరు కుమార్తెలు ఈ వివాహంలో కూడా దక్షిణాఫ్రికా నల్లజాతి వారు ఎదుర్కొనే రాజకీయ సాంఘిక అంత ఘర్షణ ఛాయలు ప్రభలంగా పడ్డాయి 1992లో వారు విడాకులు తీసుకున్నారు వీరి కుమార్తె జిద్దంగి జూలిక మండేలా 1980లో జన్మించింది ఆమె రచయిత ఆరోగ్య సంరక్ష కార్యకర్త 1998లో తన యెన్నయ జన్మదిన సందర్భంగా నెల్సన్ మండేలా మూడోసారి రాక మా చెల్లెను పెళ్లి చేసుకున్నాడు ఈ వివాహానికి ముందు ఎన్నో నెలల చర్చలు కన్యాశులుకానికి సంబంధించిన బీరసారాలు వంటివి జరిగాయి ఈ పెండ్లి కుదిరిచ్చి పెద్దమనిషి అంతకుముందు ఒక మారు మండేలాకు సంబంధం నిర్ణయిస్తే అందుకు ఒప్పుకోలేదు కుర్ర మండేలా ఇల్లు వదిలి వెళ్ళిపోయాడు ఈరోజు మండేలా గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకులు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగర్ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్ర 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తాంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్

## చలో సరూర్నగర్ యువ సంగ్రామం సదస్సు




తెలంగాణ, కెరటం స్టేట్ ఇంచార్జ్ షేక్ మహబూబ్ 18, జులై సదస్సులోహైదరాబాద్లోని సరూర్నగర్ స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'యువ సంగ్రామ సదస్సు' కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ నాయకులు మైనార్టీ నాయకులు మహమ్మద్ షకీల్ లడ్డు కలీం ప్రశాంత్ విజయ్ జునేద్ ఒసేయ్ మతిన్ సరూర్నగర్కు బయలుదేరారు.ద

## గూడూరు సీతారాం గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** స్వర్గస్తులు గూడూరు సీతారాం తెలంగాణలోని తొలి తరం కథా రచయిత తెలంగాణ యాసలో భాషలో కథలు రాసిన సీతారాం 1953 నుండి 965 వరకు సుమారు 80 కథల వరకు రాశాడు గూడూరు సీతారాం గారి జననము 18 జూలై 1936 హనుమాజీపేట సిరిసిల్ల కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం మరణం 25 సెప్టెంబర్ 2011 ప్రసిద్ధి తొలి తరం కథా రచయిత గూడూరు సీతారాం 18 జూలై 1936 కరీంనగర్ జిల్లా సిరిసిల్ల దగ్గరలోని హనుమాజీపేటలో జన్మించినాడు రచన ప్రస్థానం జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డికి బాల్యమిత్రుడైన సీతారాం 1960 జనవరి ఒకటవ తేదీన కథను రాశాడు తను నిజజీవితంలో ఎదుర్కొన్న సంఘటనలు తాను అనుభవించిన జీవిత సుదల్ భూస్వాముల దౌర్జన్యాలు రా పెద్దరికం రజాకార సంఘటనలు మొదలైనవి సీతారాం రచనలు చేయడానికి దోహదపడింది అప్పటి కాలంలో గ్రాంథిక భాషలో పుస్తకాలు ఎక్కువగా ఉండేవి వ్యవహారిక భాషలో దొరకడం తక్కువ దాంతో నిత్య జీవితంలో ఉపయోగించే భాషలో రచనలు చేస్తే అందరికీ అర్థమవుతుందన్న ఉద్దేశంతో ఆ బాండలికంలోని రచనలు చేశాడు అనేక గ్రంథాలకు సంపాదకుడిగా వ్యవహరించాడు ఈరోజు వీరి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## ఆషాడ సారె సమర్పణ సందర్భంగా శ్రీ అగస్త్య పీఠములో విస్తృత ఏర్పాటు... భారీగా తరలిరానున్న భక్తులు... భారీ బందోబస్తు ఏర్పాటు




ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ వీరులపాడు మండలం నరసింహారావు పాలెంగ్రామం లో వున్నా శ్రీ అగస్త్య పీఠములో వేంచేసియున్న గాయత్రి దేవి అమ్మవారికి ఆషాడ సారె సమర్పణ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలి వస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అగస్త్య పీఠంలో విస్తృత ఏర్పాటు పూర్తి చేశారు. వీరులపాడు మండలం నరసింహారావుపాలెం శ్రీ అగస్త్య పీఠములో ఆషాడ సారె సమర్పణ, సామూహిక కుంకుమార్చనలు వైభవోపేతంగా ఆదివారం జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఐదు వేల మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున అందుకు తగ్గ ఏర్పాట్లు పీఠం వ్యవస్థాపకులు శ్రీ సుగుణానంద స్వామి పూర్తి చేశారు. పెద్ద పెద్ద వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేసి భక్తులు సౌకర్యంగా కుంకుమార్చన చేసుకునేందుకు వీలు కల్పించారు. భారీగా బ్యారికలు ఏర్పాటు చేశారు. 5000 మందికి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా ట్యాంకర్ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించారు.30 మంది పోలీస్ సిబ్బంది, పలువురు ఎస్ ఐ లు, వందలాదిమంది సేవకులు స్వచ్ఛందంగా సేవలందించేందుకు తరలిరానున్నారు. అక్షర డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందించనున్నారు. శనివారం అక్షర కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పీఠంలో శ్రీ సుగుణానంద స్వామి సేవలందించే విషయంలో తగు సూచనలు చేశారు. గ్రామీణ సీఐ వైవివిఎల్ నాయుడు ఎస్సై పి విశ్వనాథ్ సిబ్బందితో కలిసి శనివారం బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఆషాడ సారె సమర్పణకు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి విరివిగా భక్తులు తరలివస్తున్నారు. వేలాదిగా తరలివచ్చే భక్తులచే ఆదివారం ఉదయం 9:30 గంటలకు అమ్మవారికి ఆషాడసారె సమర్పించడం జరుగుతుందని, అనంతరం మహా కుంకుమార్చన 1500 మందిచే జరుగుతుందని, ఇందుకు కావలసిన పూజా సామాగ్రి సైతం పీఠం తరఫున ఉచితంగా అందజేస్తున్నట్లు సుగుణానంద స్వామి తెలిపారు. ప్రధాన రహదారి నుండి భారీ ఊరేగింపుగా మంగళ వాయిద్యాలు, అమ్మవారి జయ జయ ద్వానాల నడుమ, మహిళలు ఆలయ ప్రవేశం చేసి, వేదపండితుల మంత్రచారణల మధ్య అమ్మవారికి సారె సమర్పించడం జరుగుతుంది. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు సైతం కార్యక్రమానికి హాజరవుతున్నారన్నారు. అమ్మవారి ఆషాడ సారె సమర్పణ భక్తులు భారీగా తరలి రావాలని, కార్యక్రమం విజయవంతనికి ప్రతి ఒక్కరు సహకరించాలని శ్రీసుగుణానంద స్వామి విజ్ఞప్తి చేశారు.

# ఉమెన్ చాందీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

స్వర్గస్తులు ఉమెన్ చాందీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కరుణాటి మనోహర్ మహేశ్వరం మూమెంట్ చాంది భారతీయ రాజకీయవేత్త కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వీరి జననం, 31, అక్టోబర్ 1943 మరణం 18 జూలై 2023 కేరళ రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేరళ రాష్ట్రానికి 2004 నుండి 2006 మధ్య మరియు 2011 నుండి 2016 మధ్య రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాడు 2006 నుండి 2011 వరకు కేరళ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా నాకు పని చేశాడు 1970 నుండి పుత్తుపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఉన్నారు కేరళ మాజీ ముఖ్యమంత్రి పదవి కాలం 18 మే 2011 నుండి 20 మే 2016 వరకు నియోజకవర్గం పోతుపల్లి వ్యక్తిగత వివరాలు 31 అక్టోబర్ 1943 గ్రామం కొట్టాయం జిల్లా కేరళ రాష్ట్రంలో జన్మించినారు వీడు మరణం 18 జూలై 2023 వయసు 79 సంవత్సరములు మరణస్థలం బెంగుళూరు జాతీయత భారతీయుడు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ భాగస్వామి మరియమ్మ ఉమెన్ సంతానం ముగ్గురు నివాసం కొత్తపల్లి తిరువనంతపురం మతం క్రిస్టియన్ 6 జూన్ 2018 రోజున కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఉమెన్ చాందిని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శిగా నియమించాడు తరువాత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుడుగా కూడా పనిచేశాడు ఉమెన్ శాంతి కాంగ్రెస్ పార్టీ తరపున 2021 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి పోటుపల్లి నియోజకవర్గంలో నుండి 12వసారి శాసనసభ్యులుగా ఎన్నికయ్యాడు ఉమించండి 31 అక్టోబర్ 1943 కేంద్ర రాష్ట్రం కొట్టాయం జిల్లాలోని కుమారుప్పో గ్రామంలో జన్మించినాడు తండ్రి పేరు ఓకే చాంది అమ్మ బేబీ చాంది ఉమెన్ చాందీ తన రాజకీయ జీవితాన్ని కేరళ స్టూడెంట్ యూనియన్ ద్వారా ప్రారంభించాడు 1967 నుండి 1969 వరకు దాని అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు అనంతరం 1970లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితుడయ్యాడు ఉమెన్ చాంది 27 ఏళ్ల వయసులో తొలిసారి 1970 లో బూతుపల్లి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు అప్పటినుండి వరుసగా 1977, 1980, 1982, 1987, 1991, 1996, 2001, 2006, 2011, 2016, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు 1996 నుండి 1998 వరకు అసెంబ్లీలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు నిర్వహించారు రాష్ట్ర మంత్రిగా నాలుగు సార్లు బాధ్యతలు నిర్వహించాడు కే కరుణాకరన్ మంత్రివర్గంలో, 11,4,1977, నుండి, 25,4,1977, వరకు కార్మిక శాఖ మంత్రిగా ఈకే అంటూని మంత్రివర్గంలో, 25,4,1977, నుండి 27,10,1978, వరకు కార్మిక శాఖ మంత్రిగా పనిచేసినడు ఈ కరుణాకరన్ మంత్రివర్గంలో, 28,12,1981, నుండి, 17,3,1982, వరకు హోం శాఖ మంత్రిగా నాల్గవసారికి కరుణాకర్ మంత్రివర్గంలో, 2,7,1991, నుండి, 22,6,1994, వరకు ఆర్థిక శాఖ మంత్రిగా కొనసాగి ముఖ్యమంత్రితో విభేదాల కారణంగా మంత్రిగా రాజీనామా చేశాడు ఉమెన్ చాంది 31 ఆగస్టు 2004 రోజున కేరళ 19వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాడు 2006లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ 12 మే 2006 రోజున ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు 2011 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కూటమి గెలుపొందడంతో 18 మే 2011 రోజున రెండవ సారి

ఊమెన్ చాందీ



కేరళ మాజీ ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాడు 2019 నుండి క్యాన్సర్ చికిత్స పొందిన ఉమెన్ , 18 జూలై 2023 ఉదయం 4:30కు బెంగళూరులోని ఆసుపత్రి మరణించినాడు ఇతని మరణ సమాచారాన్ని ఇతరు ఇతని కుమారుడు ఫేస్బుక్ పోస్ట్ ద్వారా ప్రకటించాడు ఈరోజు ఇతని జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసి గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగా బాల గారుచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# సౌందర్య జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు సినీ నటి సౌందర్య గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి జననము 18 జులై 1972 వీరి మరణము 17 ఏప్రిల్ 2004 సినీనటి ఈమె తెలుగు తమిళం కన్నడం మలయాళం భాషలో మొత్తం కలిపి 100కు పైగా చిత్రాలు నటించింది 12 సంవత్సరాలు నదియా వెలిగిన ఈమె బెంగుళూరులో జరిగిన విమాన ప్రమాదంలో మరణించింది ఈమె వందకు పైగా చిత్రాల్లో నటించింది సౌందర్య అసలు పేరు సౌమ్య జననం 18 జూలై 1972 మూలభాగల్ గ్రామం కోలార్ జిల్లా కర్ణాటక రాష్ట్రం మరణం 17 ఏప్రిల్ 2004 వయస్సు 31 సంవత్సరం మరణస్థలం బెంగళూరు ఇండియా వృత్తి నటి క్రియాశీలక సంవత్సరాలు 1992 నుండి 2004 వరకు జీవిత భాగస్వామి జిఎస్ రఘు 2003 నుండి 34 వరకు సౌందర్య అసలు పేరు సౌమ్య ఈమె 18 జూలై 1972 లో కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా మలబాగల్లో జన్మించింది శని రంగ ప్రవేశం కొరకు ఈమె పేరును సౌందర్యగా మార్చుకున్నది ఆమె ప్రాథమిక విద్యను అభ్యసించేటప్పుడు మొదటి సినిమాలు నటించింది ఆమె ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలో ఉండగా ఆమె తండ్రి యొక్క స్నేహితుడు గంధర్వ 1992లో సినిమాలో నటించేందుకు అవకాశం ఇచ్చావు అమ్మోరు సినిమా విజయవంతమైన తరువాత ఆమె చదువును మధ్యలోనే ఆపేసింది తర్వాత ఆమె తెలుగు చిత్రంగా ప్రవేశం చేసింది తెలుగులో ఆమె అంగీకరించిన తొలి సినిమా రైతు భారతం ఈ సినిమాలోని హీరో కృష్ణ మరదలిగా నటించింది చిత్ర నిర్మాణంలో జాప్యం జరగడంతో మనవరాలు పెళ్లి మొదట విడుదలైంది అలా తెలుగు చిత్ర పరిశ్రమలో ఆమె మంచి పేరు ప్రఖ్యాతలు గ్రహించింది విజయ డంక బోధించింది ఆమె కన్నడ తమిళం మలయాళం చిత్రాలతో పాటు ఒక హిందీ సినిమాలో కూడా నటించింది ఎందులో ఆమె అమితాబచ్చన్ తో కలిసి సూర్యవంశం అని హిందీ సినిమా నటించింది సౌందర్య గిరీష్ కాసరవల్లి దర్శకత్వంలో ద్వీప అనే కన్నడ చిత్రాన్ని నిర్మించింది ఆ సినిమా జాతీయ పురస్కారాలను ఉత్తమ చిత్రానికి గాను స్వర్ణకమలంతో పాటు పురస్కారాలు అందుకుంది ఈ చిత్రానికి కర్ణాటక ప్రభుత్వం నుండి ఉత్తమ నటి ఉత్తమ సినిమా ఉత్తమ ఛాయ చిత్రగ్రహానికి గాను పురస్కారాన్ని లభించాయి ఇది పలు అంతర్జాతీయ చిత్రాల ఉత్సవాలలో కూడా ప్రదర్శించబడింది సౌందర్య ఏప్రిల్ 17 2004 రోజున విమాన ప్రమాదంలో మరణించింది ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రసంగించడానికి బయలుదేరుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించింది ఆమె సోదరుడు కన్నడ చిత్ర నిర్మాత అయిన అమర్నాథ్ కూడా ఆ ప్రమాదంలో మరణించాడు ఆమె కన్నడంలో నటించిన ఆఖరి సినిమా ఆప్తమిత్ర విజయవంతమైంది ప్రస్తుతం ఆమె జ్ఞాపకార్థం సౌందర్య స్మారక పురస్కారమును కర్ణాటక ఆంధ్ర లలిత కళాతోరణం అకాడమీ వారు ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజున ఉత్తమ నటి మనులకు బహుకరిస్తారు వ్యక్తిగత జీవితం సౌందర్య తన మేనమామ తన బాల్య స్నేహితుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ అన్న జిఎస్ రఘును 2003 ఏప్రిల్ 27 రోజున వివాహం చేసుకున్న ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని కలలు ఉండేవి ఈమె తాను మరణించే నాటికి కమ్లి అనే చిత్రాన్ని నిర్మించతల పెట్టా రు దీనికి దర్శకుడిగా కేఎన్టి శాస్త్రి వహించేవారు ఈమె అమర సౌందర్య సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా తన భర్త ఆడపడుచు సహకారంతో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారు కర్ణాటక ములభాగల్ తాలూకాలోని తన గ్రామం గంగికుంటను అభివృద్ధి పరిచారు ఓ అనాథాశ్రయాన్ని అమర సౌందర్య విద్యాలయ పేరుతో ఓ పాఠశాల స్థాపించినారు తన తమ్ముడు అమర్నాథ్ సహకారంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు అంతేగాక తన భర్త ఆడపడుచుల కలలను సాకారం చేస్తూ విశ్వవిద్యాలయాలను స్థాపించారు సహాయ సహకారం అందించారు వీరి కుటుంబం ఇప్పటికీ ఈ విశ్వవిద్యాలయ లకు తన సహాయం చేస్తుంది మరణం 2004లో జరిగిన లోక్సభ ఎన్నికలలో భాజపాకి ప్రచారం చేసింది అదే ఏడాది ఏప్రిల్ 17న




బెంగళూరులోని జక్కుల విమానాశ్రయం నుంచి ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్లో పార్లమెంటు అభ్యర్థి బిజెపి విద్యాసాగర్ రావు తరఫున ప్రచారం చేయడానికి చార్టెడ్ విమానంలో బయలుదేరారు ఆ విమానంలో సౌందర్య అన్న సోదరుడు అమర్నాథ్ ఉన్నారు. దురదృష్టవశాత్తు విమానం గారిలోకి ఎగిరి కొన్ని క్షణాలకి పక్కనే ఉన్న గాంధీ విశ్వవిద్యాలయం ఆవరణలో కూలిపోవడంతో సజీవ దహనం అయ్యారు సౌందర్య అగ్ర హీరోలందరి సరసన నటిస్తుందని ఎనిమిది ఏళ్లు చాలా బిజీగా ఉంటుందని 2004లో ఆమె కెరీర్ ఎండ్ అవుతుందని తొలి సినిమా సమయంలోనే సౌందర్య తండ్రి సత్యనారాయణ ఆమె జాతకం చెప్పారు ఈరోజు వీరి జయంతి సందర్భంగా మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# నిరుద్యోగ యువత కోసం కేటీఆర్ రణం.

## తెలంగాణ యువత మీద నకిలీ ప్రేమను కురిపిస్తూ ఉన్న కాంగ్రెస్ పార్టీ.

**మహాను న్యూస్ జూలై 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఈరోజు సరూర్ నగర్ సభలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కేటుగాళ్లు తెలంగాణ యువత మీద నకిలీ ప్రేమను కురిపిస్తూ విసిరిన వ ల పేరే యూత్ డిక్లరేషన్. యూత్ డిక్లరేషన్ పేరిట చిట్ చేసిన చీడపురుగు కాంగ్రెస్ పార్టీకి డెత్ డిక్లరేషన్ రాయాలి. నమ్మించి వంచన చేసిన రేవంత్ సర్కారుకు గోరి కడదాం. మీ అందరికీ ఒక అన్నగా మాటిస్తున్నాను మీ బాధ్యత నేను తీసుకుంటా మీ అందరికీ అండగా నిలుస్తా. నిరుద్యోగ యువతతో..... నేడు జరిగిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ గారు కాంగ్రెస్ ను ఉద్దేశించి ఉపన్యాసం ఇచ్చారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లా ఎమ్మెల్సీ శశీ బి పూర్ రాజు, ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద, మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, మంతిని సత్యనారాయణ, సురేష్ రెడ్డి తదితరులు సభను సక్సెస్ చేసిన ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.



# రెంటాల గోపాలకృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

స్వర్గస్తులు గంటాల గోపాలకృష్ణ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి జననము 5 సెప్టెంబర్ 1920 రోజున జన్మించినాడు మరణము 18 జూలై 1995 రోజున మరణం పత్రిక రచయిత కవి అనువాదకుడు నాటక కర్త కవిగా నాటక కర్తగా రచయితగా విమర్శకుడిగా జర్నలిస్టుగా వత్తగా ఆయన లబ్ద ప్రతిష్టలు జననం, 5 సెప్టెంబర్ 1920 రెంటాల గోపాలకృష్ణ గుంటూరు జిల్లా అరంటాల గ్రామం మరణం 18 జూలై 1995 మరణస్థలం విజయవాడ మరణ కారం క్యాన్సర్ ఇతర పేర్లు రెంటాల గోపాలకృష్ణ వృత్తి కవి నాటక రచయిత పాత్రికేయుడు సంతానం రెంటాల జయదేవ్ కుమారుడు కల్పన రెంటాల కుమార్తెల రామచంద్ర కుమారుడు జీవిత విశేషాలు వీరు గుంటూరు జిల్లా రెంటాల గ్రామంలో జన్మించినాడు తెలుగు నాట తొలి తరం అభ్యుదయ కవిగా వైతాళికులలో రెంటాల గోపాలకృష్ణ ఒకరు ఆయన 1920 సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన కృష్ణాష్టమి నాడు గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా రెంటాల గ్రామంలో జన్మించినాడు పాండిత్యం ప్రతిభగల కుటుంబం వారిది చిన్నప్పటి నుంచి రెంటాలలో సాహిత్య సృజనాభిలాష ఎక్కువ వివిధ గ్రంథాలు పురాణాలు శాస్త్రాలను అధ్యయనం చేశాడు సమకాలిక సాహిత్య సామాజిక రాజకీయ ధోరణులకు ఆయన స్పందించే వారు పాత్రికేయ జీవితం ఉదర పోషనార్థం ఉద్యోగం చేయడం తప్పనిసరైన సాహిత్య అభిలాష కారణంగా రైల్వే తదితర ప్రభుత్వ ఉద్యోగాలను రెంటాల కాదన్నాడు 1942 ప్రాంతంలో కొంతకాలం చల్లా జగన్నాథం గారి సంపాదకత్వంలోని దేశాభిమాని పత్రికలో గుంటూరులో పనిచేశారు చదలవాడ పిచ్చయ్య గారి సంపాదకత్వాన వెలువడిన నవభారత అమాస పత్రికలో మరికొంత కాలం కర్తవ్య నిర్వహణ చేశాడు అనంతరం 1960 ప్రాంతంలో అవసరాల సూర్యారావు బెల్లంకొండ రామదాసు లాంటి మిత్ర రచనలతో కలిసి నీలం రాజు వెంకట శేషయ్య గారి సంపాదకత్వంలో వెలువడేస్తున్న ఆంధ్రప్రభ దినపత్రికలో ఉపసంపాలకత్వ బాధ్యతలు చేపట్టాడు ఆనాటి నుండి దాదాపు 3 శతాబ్దాల పాటు అదే సంస్థలు వివిధ స్థాయిల్లో ఉద్యోగ నిర్వహణ చేశాడు ఆంధ్రప్రభ దినపత్రిక సంపాదక మండలి సభ్యుడుగా గురుతల బాధ్యతలు నిర్వహించారు పాత్రికేయ వృత్తులు ఉంటూనే పంచకల్యాణి దొంగల రాణి కథానాయకురాలు ఇలాంటి కొన్ని చలనచిత్రాలకు రెంటాల మాటలు పాటలు సమకూర్చాడు ఆంధ్రప్రభ దినపత్రికలో సినీ విశేషాల వారి అనుబంధం చిత్ర ప్రభకు నిరంతరాయంగా సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించాడు కొత్త సినిమాలపై వారం వారం ఆయన రాసే సమస్యలు పాఠకులకు ఆసక్తికరమయ్యాయి సుప్రతీర్థ శని విమర్శకుడిగా ఆయనకు పేరు తెచ్చాయి శని సంస్కృతిక రాజధానిగా వెలువడిన విజయవాడలో అప్పట్లో జరిగే సినిమా సమావేశాలు కార్యక్రమాల్లో గురు పీఠం రెంటాల గారి పత్రికా రచనలో భాగంగా ఆయన సంస్కృతిక జ్యోతిష్య కళా రంగాలపై ఎన్నో వ్యాసాలు సమీక్షం రాశాడు ఆయన రాసిన సంపాదకీయాలు కూడా కోకలలో యాంత్రికంగా గడియారం వంక చూసుకుంటూ మొక్కుబడిగా పనిచేసే చాలా మంది జర్నలిస్టులకు రెంటాల పిందమైన వారు విభజితతో నిర్దేశిత పని గంటలు సమయానికి అతీతంగా నిరంతరం శ్రమించేవారు తన ధైన శైలిలో దగ్గరుండి ఎడిషన్ వరకు పూర్తి చేయించేవారు జర్నలిస్టుగా రెంటాల పున్న ఆ విశిష్ట గుణం ఆ తరం పాత్రికేయులకు సూపర్ చట్టం పత్రికా రక్షణను చేపట్టినప్పటికీ రెంటాల తన సాహితీ సేద్య అని ఏనాడు ఆపలేదు అభ్యుదయ మాతృభూమి సోవియట్ భూమి ఆనంద వాణి విజయ ప్రభ నగర లాంటి ఆనాటి ప్రముఖ పత్రికలలోను ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక ఆంధ్రజ్యోతి దిన వార పత్రికల్లోనూ స్వాతి వార మాసపత్రికలోనూ బాలజ్యోతి పిల్లల మాసపత్రికలోనూ రెంటాల రచనలు ధారావాహికలు అనేకం ప్రచురితమయ్యాయి ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిలభారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

రెంటాల గోపాలకృష్ణ



రెంటాల గోపాలకృష్ణ

# ఆల్ ఇండియ బార్ ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించిన మన్నే దయానంద్



**దుబ్బాక, మహాన్ న్యూస్, జులై 18:** ఈరోజు విడుదలైన (ఙూ×దీజు శశ× ) ఆల్ ఇండియ బార్ ఎగ్జామినేషన్ లో జంగపల్లి గ్రామానికి చెందిన మన్నె దాయనంద్ ఉత్తీర్ణత సాధించారు. ఆల్ ఇండియ బార్ ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించిన దాయనంద్ ను గ్రామస్తులు, పలువురు అభినందించారు. ఈ సందర్భంగా మన్నె దయానంద్ మాట్లాడుతూ న్యాయవాదుల వృత్తిలో రాణిస్తూ పేదలకు న్యాయ సహాయం అందజేస్తానని తెలిపారు. తనను అభినందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551